మనం

అనంతపురం/శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 11 - నవంబర్ - 2026 : పేజీలు 8

ఎంపీ అంబికాను మర్యాదపూర్వకంగా కలిసిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు



అనంతపురం నవంబర్ 10
మనం న్యూస్ :
అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన పలువురు ప్రజాప్రతినిధులు అనంతపురంఎంపీ అంబికా లక్ష్మీనారాయణను ఆయన

మిగతా 2లో

గ్రామ పంచాయతీల నామినేషన్ల ప్రక్రియలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

○ జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్



అనంతపురం, నవంబర్ 10
మనం బ్యూరో :
గ్రామ పంచాయతీల 2వ సాధారణ ఎన్నికలు 2026లో భాగంగా నిర్వహించేనామినేషన్ల ప్రక్రియలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ సూచించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గ్రామ పంచాయతీల 2వ సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా స్టేజ్-1 రిటర్నింగ్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, జోనల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) నాగరాజు నాయుడు ఆధ్వర్యంలోస్టేజ్-1రిటర్నింగ్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు జోనల్ ఆఫీసర్లకు


మిగతా 2లో



అనంతపురం జడ్పీ కుర్చీపై

ఎవరి ధీమా వారిదే..-2

- అనంతపురం జడ్పీ పీఠంపై ఉత్కంఠ: కాలవ వ్యూహాలు వర్సెస్ మంత్రి పాచికలు.. పీఠం దక్కేది ఎవరికి?
- అనంత జడ్పీ చైర్మన్ రేసు: గంజే నాగరాజుకు దక్కుతుందా? చిత్రగుడి చిరంజీవికి వరిస్తుందా?
- జడ్పీ పీఠంపై మొదలైన రెండో ఘట్టం
- అనంతపురంలో ముదిరిన 'కూటమి' రాజకీయం!
- గార్లదిన్నె జడ్పీటీసీ నాగరాజు వర్సెస్ ఉరవకొండ జడ్పీటీసీ చిరంజీవి: అనంత జడ్పీ కుర్చీ ఎవరిది?
- తొలి ఘట్టంలో కాలవ మార్క్ వ్యూహం.. రెండో ఘట్టంలో మంత్రి పట్టు: అనంత జడ్పీ రేసు తీవ్రతరం!
- ఆర్థికంగా అండగా నిలిచిన నాగరాజుకా? మంత్రి మద్దతున్న చిరంజీవికా? జడ్పీ చైర్మన్ పీఠంపై సస్పెన్స్!
- 25 స్థానాలు గెలిచినా తప్పని తలనొప్పి.. అనంతపురం జడ్పీ పీఠం ఎవరిని వరించేను?
- బీసీ రిజర్వేషన్ పీఠంపై తీవ్ర పోటీ.. అనంత కూటమి అధిష్ఠానం ముందడుగు ఎటువైపు?



అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 10 మనం న్యూస్ :
అనంతపురం జిల్లా పరిషత్ (జడ్పీ) చైర్మన్ ఎంపిక రాజకీయం జిల్లాలో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల మొదటి ఘట్టంలో అభ్యర్థుల ఎంపికనుంచి విజయాల వరకు స్పష్టమైన వ్యూహంతో ముందడుగు వేసిన నేతల నడుమ, ప్రస్తుత చైర్మన్ పీఠం ఎంపిక ఘట్టంలో తీవ్ర పోటీ నెలకొంది.మాజీ మంత్రి,సీనియర్ నేత కాలవ శ్రీనివాసులు మద్దతుతోగార్లదిన్నె జడ్పీటీసీగా గెలుపొందిన గంజే నాగరాజు ఒకవైపు, ఉరవకొండ మండలంలో మంత్రి పాచికల మద్దతుతో విజయం సాధించిన చిత్రగుడి చిరంజీవి మరోవైపు ఈ పీఠం కోసం గట్టి పోటీలో నిలిచారు. మొదటి ఘట్టం: కాలవ శ్రీనివాసులు వ్యూహం.. గంజే నాగరాజు గెలుపు జెడ్పీ చైర్మన్ పీఠం బీసీ వర్గానికి కేటాయించే రిజర్వేషన్ ప్రక్రియ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరిగింది. రాజకీయ సమీకరణాలలో భాగంగా గార్లదిన్నె జడ్పీటీసీ స్థానాన్ని బీసీ వర్గానికి చెందిన గంజే నాగరాజుకు కేటాయించేలా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు వేసిన వ్యూహం పారింది. మొదటి నుంచి జెడ్పీటీసీ అభ్యర్థుల గెలుపు కోసం

మిగతా 2లో

జడ్పీ పీఠం కోసం పరిటాల శ్రీరామ్ ,మధుసూదన్ రెడ్డి పోటాపోటీ...!



- రవన్న తనయుడికి సవాల్‌గా మారిన మాజీ అనుచరుడు.. జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం
- త్యాగానికి తగిన గుర్తింపు ఇవ్వాలని టీడీపీ శ్రేణుల డిమాండ్
- శ్రీ సత్యసాయి జిల్లా పరిషత్ చైర్మన్ పీఠంపై సర్వత్రా ఉత్కంఠ
- పరిటాల శ్రీరామ్‌కు జడ్పీ పీఠం దక్కుతుందాలి...?

జిల్లా రాజకీయాల్లో ఇప్పుడు అందరి చూపు శ్రీ సత్యసాయి జిల్లా పరిషత్ చైర్మన్ పదవిపైనే ఉంది. దివంగత పరిటాల రవీంద్ర తనయుడు, టీడీపీ యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ ఒకవైపు.. ఒకప్పుడు పరిటాల రవీంద్రకు అత్యంత సన్నిహితుడిగా పేరొందిన, ప్రస్తుతం జనసేన పార్టీ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న రేగాటిపల్లి మధుసూదన్ రెడ్డి మరోవైపు నిలవడంతో జిల్లా రాజకీయాలు ఆసక్తికర మలుపు తిరిగాయి. గురుశిష్యుల అనుబంధాన్ని తలపించే రాజకీయ నేపథ్యం ఇప్పుడు జడ్పీ చైర్మన్ పీఠం పోటీతో చర్చనీయాంశంగా మారింది.

మిగతా 2లో



ధర్మవరం నవంబర్ 10, మనంన్యూస్ :
ఎమ్మెల్యే పదవిని త్యాగం చేసిన శ్రీరామ్‌కు గుర్తింపు దక్కేనా?... ధర్మవరం నియోజకవర్గంలో టీడీపీకి సరైన నాయకత్వం కొరవడిన సమయంలో పరిటాలశ్రీరామ్‌పార్టీ బాధ్యత లను భుజాన వేసుకున్నారు. ప్రతి పక్షంలో ఉన్న సమ యంలోనూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలుస్తూ అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై రాజకీయ పోరాటం కొనసాగిం చారు. అధికార ఒత్తిళ్లను ఎదుర్కొంటూ పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపారు.కూటమి పొత్తులో భాగంగా ధర్మవరం ఎమ్మెల్యే స్థానాన్ని త్యాగం చేయడం శ్రీరామ్ రాజకీయ ప్రస్థానంలో కీలక పరిణామంగా నిలిచింది. ఈ విషయాన్ని ధర్మవరం పట్టణంలోని సీబీఎన్ గార్డెన్స్‌లో నిర్వహించిన అమిత్ షా బహిరంగ సభలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పరిటాల శ్రీరామ్

మిగతా 2లో

పెనుకొండలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటు



- ఫలించిన మంత్రి సవిత కృషి
- ఐటీఐ కళాశాల ఏర్పాటుకు రెండు ఎకరాల భూమి కేటాయింపు
- కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం
- స్థానిక యువతకు సాంకేతిక, వృత్తి విద్యలో శిక్షణ
- కియా, అనుబంధ పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలకు మార్గం
- సీఎం చంద్రబాబుకు,మంత్రివర్గానికి మంత్రి సవిత కృతజ్ఞతలు

పెనుకొండ నవంబర్ 10
మనం న్యూస్ :
పెనుకొండ ప్రాంత యువతకు సాంకేతిక విద్య, ఉపాధి అవకాశాలు మరింత చేరువ కానున్నాయి. పట్టణంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటుకు రెండు ఎకరాల భూమిని కేటాయిస్తూ

మిగతా 2లో

జడ్పీటీసీ కొత్తపల్లి మహేంద్రకు ఘన సన్మానం



బొమ్మనహాళ్ నవంబరు 10 మనంన్యూస్ : మండల జడ్పీటీసీగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన కొత్తపల్లి మహేంద్రను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కేపీ. వన్నూరు స్వామి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేంద్రకు పూలమాల వేసి, శాలువాకప్పి అభినందనలు తెలియజేశారు.అనంతరం కేపీ. వన్నూరు స్వామి మాట్లాడుతూ.. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి కేవలం వారం రోజుల వ్యవధిలోనే ప్రజల విశ్వాసాన్ని చూరగొని 6,759 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించడం అభినందనీయమన్నారు. తక్కువ సమయంలోనే తన గుర్తు బీరువాను మండలంలోని ప్రతి గ్రామంలోనూ ప్రజల్లోకి తీసుకెళ్లి, విశేష ఆదరణ పొందడం మహేంద్ర ప్రజాబలానికి నిదర్శనమని కొనియాడారు.ఈ విజయంమహేంద్రపై మండల ప్రజలుఉంచిన నమ్మకానికిప్రతీక అని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు అందించిన విజయంతో ఆయనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నూతన జడ్పీటీసీగా మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలనిసూచించారు. గ్రామాలఅభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు.ఈ సన్మాన కార్యక్రమంలో కేపీ. వన్నూరుస్వామిఅభిమానులు,పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధైర్యంగా ఉండండి.. పాప త్వరగా కోలుకుంటాది

- కేఎస్ఎన్ డిగ్రీ విద్యార్థిని తల్లిదండ్రులను ఫోన్‌లో పరామర్శించిన మేయర్ రమేష్ గౌడ్



అనంతపురం, నవంబర్ 10, మనంన్యూస్ : కేఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని రెండవ అంతస్తు నుండి అనుమానాస్పద స్థితిలో కిందపడి తీవ్ర గాయాలపాలైన విద్యార్థిని తల్లిదండ్రులకు అనంతపురం నగర మేయర్ చిట్టూరి రమేష్ గౌడ్ ఫోన్ ద్వారా పరామర్శ చేశారు. ధైర్యంగా ఉండాలని, పాప త్వరగా కోలుకుని మీ ముందు తిరిగి తేరుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని ఆరోగ్యం కోసం అవసరమైన వైద్యసహాయం అందించేలా అధికారులకు సూచనలు ఇస్తానని తెలిపారు. ప్రభుత్వం, స్థానిక సంస్థ తరపున ఎలాంటి సహాయం అవసరమైనా అందిస్తామని విద్యార్థిని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. విద్యార్థిని ఆరోగ్య స్థితిపై ప్రతిష్టాత్మకంగా పర్యవేక్షణ జరుగుతుందని, ఆమె వీలునాడికి అందు బాటులో ఉండటానికి కుటుంబ సభ్యులుఎప్పుడైనా సంప్రదించవచ్చని మేయర్‌తెలిపారు.ప్రజల సమస్యలపై స్పందించడమే తన బాధ్యత అని, విద్యార్థిని త్వరగా కోలుకోవడం కోసం తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సంఘటనపై విద్యార్థిని తల్లిదండ్రులు, స్థానికులు మేయర్ ప్రతిపత్తిని ప్రశంసించారు.

పెనుకొండలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పెనుకొండ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1245-1లో ఉన్న రెండు ఎకరాల భూమిని ఐటీఐ కళాశాల ఏర్పాటుకు కేటాయించనున్నారు. ఈ నిర్ణయం వెనుక మంత్రి సవిత చేసిన కృషి ఫలించడంతో స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.ఐటీఐ కళాశాల అందుబాటులోకి వస్తే పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు స్థానికంగానే వృత్తి, సాంకేతిక విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుంది. వివిధ సాంకేతిక కోర్సుల్లో శిక్షణ పొందిన యువతకు పెనుకొండలోని కియా పరిశ్రమతో పాటు దాని అనుబంధ పరిశ్రమలు, ఇతర పారిశ్రామిక సంస్థల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. పెనుకొండ నియోజ కవర్గం తో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చే విద్యార్థులకు కూడా ఈ కళాశాల ప్రయోజనకరంగా మారనుంది. స్థానికంగానే ఉద్యోగావకాశాలు...పెనుకొండలో కియా పరిశ్రమతో పాటు అనుబంధ పరిశ్రమలు విస్తరిస్తున్న నేపథ్యంలో నైపుణ్యం కలిగిన యువతకు మంచి డిమాండ్ ఉందని మంత్రి సవిత తెలిపారు. ఐటీఐ కళాశాల ద్వారా యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక శిక్షణ అందుతుందని, తద్వారా స్థానికంగానే ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటుతో వేలాది మంది విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో మేలు జరుగుతుందన్నారు.2029 నాటికి 20 లక్షల మందికిఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఎన్నికలహామీకి కూటమిప్రభుత్వంకట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పెనుకొండలో ప్రభుత్వ ఐటీఐ కళాశాలఏర్పాటుకు రెండుఎకరాల భూమి కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు, విద్య,ఐటీ శాఖలమంత్రి నారా లోకేశ్‌కు, సహచర మంత్రివర్గ సభ్యులందరికీ మంత్రి సవిత మంగళ వారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీ అంబికాను మర్యాదపూర్వకంగా కలిసిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు







కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన ఆప్యాయంగా పలకరించి సన్మానించాడు. ఈరోజు నుండి మీరు ప్రజాప్రతినిధులుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యలపై స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించాడు . ఎంపీ ని కలిసిన వారిలో అనంతపురం రూరల్, తపోవనం ఎంపీటీసీ-3 అల్లాడి పాపన్న, బుక్కరాయసముద్రం మండలం జెడ్పీటీసీ ఉజ్జనమ్మ ,ఎంపీటీసీ-1 వెంకటేశ్వరమ్మ , ఎంపీటీసీ-2శిల్ప ,ఎంపీటీసీ-4శ్రీవల్లి , ఎంపీటీసీ-6 రామచంద్రారెడ్డి , ఎంపీటీసీ రామకృష్ణ , అనంతపురం పట్టణం 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకులేటి మహేశ్వరి తదితరులు కలిశారు.

అనంతపురం జడ్పీ కుర్చీపై ఎవరి ధీమా వారిదే..-2

తన సొంత ఆర్థిక వనరులను సమకూరుస్తూ, పార్టీ విజయం కోసం తీవ్రంగా శ్రమించిన గంజే నాగరాజు, ఎన్నికల్లో ఘనవిజయం సాధించి చైర్మన్ రేసులో ప్రధాన ఆశావాహిగా నిలిచారు. ఎన్నికల ఫలితాల గణాంకాలు:జిల్లాలోని మొత్తం 31 జెడ్పీటీసీ స్థానాల్లో ఫలితాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తెలుగుదేశం పార్టీ (టీడీపీ): 25 స్థానాలువైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైస్సార్సీపీ): 02 స్థానాలుస్వతంత్రులు: 02 స్థానాలుభారతీయ జనతా పార్టీ (బీజేపీ): 01 స్థానం జనసేన పార్టీ (జె ఎస్ పి): 01 స్థానం రెండో ఘట్టం: మారిన సమీకరణాలు.. మంత్రి పట్టు!మొదటి నుంచి కాలవ శ్రీనివాసులు, ఎంపీ పార్థసారథులు అభ్యర్థుల గెలుపుపై దృష్టి సారించగా, ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయం మరింత ముదిరింది. ఉరవకొండ మండలం నుంచి బీసీ సామాజిక వర్గానికి చెందిన చిత్రగుడి చిరంజీవి జడ్పీటీసీగా గెలుపొందడంతో కొత్త సమీకరణాలు తెరపైకి వచ్చాయి. మంత్రి ఇలాకా అయిన ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన చిరంజీవికి చైర్మన్ పదవి దక్కేలా మంత్రి వర్గం బలంగా పావులు కదుపుతోంది. పీఠం ఎవరికి దక్కేను? గంజే నాగరాజు పక్షం: మొదటి నుంచి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆర్థికంగా, రాజకీయంగా అండగా నిలిచిననాగరాజుకే ప్రాధాన్యతఇవ్వాలని, కాలవ శ్రీనివాసులు ముందస్తు నిర్ణయం మేరకు గార్లదిన్నె జడ్పీటీసీగా గెలిచిన నాగరాజుకే చైర్మన్ కుర్చీ కేటాయించాలని ఆయన వర్గం కోరుతోంది.చిత్రగుడి చిరంజీవి పక్షం: ఉరవకొండ నుంచి గెలిచిన చిరంజీవికి మంత్రిమద్దతుండటం, సొంతనియో జకవర్గ నేతకు పీఠం దక్కించుకోవాలని మంత్రి వర్గం గట్టిగా పట్టుబడుతుం డటంతో పోటీహోరాహోరీగా మారింది.మొదటి ఘట్టంనుంచిపక్కా ఎత్తుగడ లతో వ్యవహరించిన కాలవ శ్రీనివాసులు నిర్ణయానికే అధిష్ఠానం మొగ్గుచూపి గంజేనాగరాజుకు పీఠంకట్టబెడుతుందా? లేక మంత్రి పాచికలుపారి ఉరవకొండ జడ్పీటీసీచిత్రగుడిచిరంజీవికి అవకాశం దక్కుతుందా? అనేది చూడాల్సి ఉంది.

గ్రామ పంచాయతీల నామినేషన్ల ప్రక్రియలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుండి ఆయా గ్రామ పంచాయతీలలో నోటిఫికేషన్‌ను ప్రకటించడం,?నామినేషన్లను స్వీకరించడం, నామినేషన్లను పరిశీలించి ఫైనల్ చేయడం,పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులను కేటాయించడం లాంటి విధులను స్టేజ్-1 రిటర్నింగ్ ఆఫీసర్లు నిర్వర్తించాల్సి ఉండగా, వారికి కేటాయించిన విధులను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఇంతకుముందు జరిగిన ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో నామినేషన్ల ప్రక్రియలో కొన్ని సంఘటనలు జరిగినందున, స్టేజ్-1 అధికారులు చాలా జాగ్రత్తగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎవరికైనా ఇబ్బందులు వస్తే వాటిని నిష్పక్షపాతంగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి ఇబ్బందులకు అస్కారాలు లేకుండా, నిబంధనల ప్రకారం నామినేషన్ల ప్రక్రియను సజావుగా కొనసాగించాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో కల్యాణదుర్గం, అనంతపురం, గుంతకల్లు డిడిఓలు, స్టేజ్-1 రిటర్నింగ్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, జోనల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

జడ్పీ పీఠం కోసం పరిటాల శ్రీరామ్ ,మధుసూదన్ రెడ్డి పోటాపోటీ...!

మొదటిపేజీ తరువాయి...

గొప్ప మనసుతో ఎమ్మెల్యే స్థానాన్ని త్యాగం చేశారని, కూటమిప్రభుత్వంఅధికారంలోకివచ్చిన తర్వాత ఆయనకు సముచితమైన ఉన్నత పదవి కల్పిస్తామని సభా వేదికగా హామీ ఇచ్చినట్లు టీడీపీ శ్రేణులు గుర్తుచేస్తున్నాయి.

స్థానిక సంస్థల ఎన్నికల్లో శ్రీరామ్ సత్తా...నల్లచెరువు జడ్పీటీసీగా పోటీ చేసిన పరిటాల శ్రీరామ్ 4,181 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణకు నిదర్శనంగా పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా ధర్మవరం నియోజకవర్గంతో పాటు పరిటాల కుటుంబ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో టీడీపీ బలోపేతానికి శ్రీరామ్ చేసిన కృషి ప్రస్తావనకు వస్తోంది. తాడిమర్రి మండలంలో టీడీపీ ఆవిర్భావం తర్వాత ఎంపీపీ పీఠం దక్కని పరిస్థితుల్లో ఈసారి పార్టీ విజయం సాధించడం, ముదిగుబ్బ మండలంలో మూడు దశాబ్దాలుగా అందని ఎంపీపీ పీఠాన్ని కైవసం చేసుకోవడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి.రాప్తాడు, ధర్మవరం మండలాల్లోనూ టీడీపీఎంపీపీ స్థానాలను దక్కించుకోవడంతో పాటు పలు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో విజయంసాధించిందనిపార్టీ నాయకులు గుర్తుచేస్తున్నారు. ధర్మవరం మున్సిపాలిటీలోనూ చైర్మన్ పదవితో పాటు అధిక సంఖ్యలో కౌన్సిలర్ స్థానాలను గెలుచుకోవడం పార్టీకి కలిసొచ్చే అంశంగా భావిస్తున్నారు.

పరిటాల రవీంద్ర అనుచరుడి పోటీతో ఆసక్తికర సమీకరణాలు!...ఇప్పుడు అసలు చర్చంతా జడ్పీ చైర్మన్ పదవి చుట్టూనే సాగుతోంది. దివంగత పరిటాల రవీంద్రతో గతంలో సన్నిహిత సంబంధాలు కలిగిన మధుసూదన్ రెడ్డి ప్రస్తుతం జనసేన తరఫున రాజకీయ ప్రాతినిధ్యం వహిస్తుండటం, పరిటాల శ్రీరామ్‌తో ఒకే పదవికి పోటీ పడే పరిస్థితి ఏర్పడటంరాజకీయవర్గాల్లోఆసక్తిని రేకెత్తిస్తోంది. ఒకప్పుడు పరిటాల రవీంద్రతో కలిసి పనిచేసిన వ్యక్తి..నేడు ఆయన తనయుడితోనే జిల్లా పరిషత్ చైర్మన్ పదవికిపోటీపడుతున్నారనే అంశం చర్చనీయాం శమైంది. అయితే ఈ పదవి ఎవరిని వరిస్తుందన్నది కూటమి రాజకీయ నిర్ణయాలపైనే ఆధారపడి ఉంది.

పరిటాల కుటుంబానికి జడ్పీ పీఠం ఇవ్వాలంటున్న టీడీపీ శ్రేణులు...ధర్మవరం నియోజకవర్గంలో పార్టీని కష్టకాలంలో నడిపించిన పరిటాల శ్రీరామ్‌కు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కేటాయించడం సముచితమని టీడీపీ నాయకులు,కార్యకర్తలు, స్థానిక సంస్థలప్రజాప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. ఆయనకుఈబాధ్యతలు అప్పగిస్తే జిల్లావ్యాప్తంగా గ్రామీణప్రాంతాల్లోఅభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు మరింత కృషి చేసే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే పదవిని త్యాగం చేసి ఘనత...ఎమ్మెల్యే పదవిని త్యాగం చేసి పార్టీ కోసం పనిచేసిన నాయకుడికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన సమయం వచ్చిందని పరిటాల అభిమానులు పేర్కొంటున్నారు. రాజకీయ సమీకరణాలు, కూటమి ధర్మం, పార్టీ శ్రేణుల ఆకాంక్షలు.. ఇలా ఎన్నో అంశాల మధ్య శ్రీ సత్యసాయి జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందన్నది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.త్యాగానికి పట్టంకడతారా...?రాజకీయ సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తారా..? పరిటాల శ్రీరామ్‌కు జడ్పీ పీఠం దక్కుతుందా...? అన్నది వేచి చూడాల్సిందే..!

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

మహిళల హక్కులు, చట్టాలపై విద్యార్థినులకు అవగాహన



రాయదుర్గం నవంబర్ 10 మనంన్యూస్ : పట్టణంలోని పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం బాల్య వివాహాల నిర్మూలన, మహిళల హక్కులు, వారి రక్షణకు అమలులో ఉన్న చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా శిశుసంక్షేమశాఖ, రెవెన్యూ శాఖ, పోలీసు శాఖలఅధికారులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాయదుర్గం పట్టణ వలయ పోలీసు అధికారి దేవానంద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తుకు తీవ్ర ఆటంకంగా మారుతాయని తెలిపారు. బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించడం, నిర్వహించడం చట్టరీత్యా నేరమని వివరించారు. మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం పలు చట్టాలనుఅమలు చేస్తోందని,వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలనిసూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు లేదా పోలీ సులకు సమాచారంఅందించాలని కోరారు.ఈ కార్యక్రమం లోమహిళాశిశుఅభివృద్ధిశాఖఅధికారి, తహసీల్దార్, పోలీసు సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు బాల్య వివాహాల నివారణ, మహిళల హక్కులు, చట్ట పరమైన రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు.

ఎల్‌సీకే పురంలో ఉచిత మొబైల్ ఎక్స్‌రే, ఆరోగ్య వైద్య శిబిరం

– ప్రజల చెంతకే వైద్య సేవలు..క్షయ వ్యాధి నిర్ధారణకు ప్రత్యేక పరీక్షలు



ధర్మవరం, నవంబరు 10, మనంన్యూస్ : పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవపురం (ఎల్‌సీకే పురం) పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎల్‌సీకే పురం సచివాలయ ప్రాంతంలో ప్రజల కోసం ఉచిత మొబైల్ ఎక్స్‌రే, రక్త పరీక్షలతో కూడిన ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఏరియా వైద్యాధికారి డాక్టర్ జయంతి కుమార్ మాట్లాడుతూ ప్రజల వద్దకే వైద్య సేవలను తీసుకెళ్లేందుకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొబైల్ ఎక్స్‌రే ద్వారా క్షయ (టీబీ) వ్యాధిని ప్రాథమికంగా గుర్తించడంతో పాటు ఊపిరితిత్తుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించ వచ్చన్నారు. అదేవిధంగా రక్త పరీక్షల ద్వారా హిమోగ్లోబిన్ శాతం, రక్తహీనత తదితర ఆరోగ్య సమస్యలను గుర్తించే అవకాశం ఉందని వివరించారు. ప్రజలందరూ ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.
వైద్య సిబ్బంది సేవలు అభినందనీయం... డాక్టర్ జయంతి కుమార్ పర్యవేక్షణలో మొబైల్ ఎక్స్‌రే



బృందం, వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీపీఎం నాగేంద్ర,ఎస్‌టీఎస్ మహమ్మద్ భాషా, టీబీహెచ్‌బీ చంద్రకళ, మలేరియా అసిస్టెంట్ శ్రీనివాసులు, సీఓ సునీత, ఏఎన్ఎంలు గాయత్రి, సులోచన, కాత్యాయనీ, కాంతమ్మ, రజియా సుల్తానా, ఆశా కార్యకర్తలు,ఐసీటీసీఎస్ఎంఎంఎస్‌ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కుమార్, ఓఆర్‌డబ్ల్యూ వంశీ గంగాధర్, ఏఎన్ఎం సుమలత తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలోమున్సిపల్ కౌన్సిలర్లు శ్యామల, చీమల రాజేశ్వరి, తెలుగుదేశం పార్టీ నాయకులు టైలర్ గోపాల్, అంకె శ్రీరాములు, చెంద్రాయుడు, తుంపర్తిఆంజనేయులు,అమర,పుష్పలత, ఉపేంద్ర, నరసింహులు, జేసీబీ రామాంజి పాల్గొన్నారు.

ముళ్ల పొదలకు నిలయంగా ధర్మవరం చెరువు ఆయకట్టు..!



ధర్మవరం నవంబర్ 10 మనంన్యూస్ : ధర్మవరం చెరువు కట్ట కింద ఉన్న విస్తారమైన ఆయకట్టు భూములు ప్రస్తుతం ముళ్ల పొదలకు నిలయంగా మారుతున్నాయి. ఒకప్పుడు పచ్చని పంటలతో కళకళలాడాల్సిన వ్యవసాయ భూములు నేడు ముళ్ల చెట్లు, కంపచెట్లతో నిండిపోవడంతో పరిసర ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పొదల్లో అడవి పందులు ఆశ్రయం పొందుతుండటంతో రాత్రింబవళ్లు పంటలను కాపాడుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు ఆయకట్టు పరిధిలోని కొన్ని భూములు సాగుకు దూరమై బీడుగా మారడంతో అక్కడ పెద్దఎత్తున ముళ్ల పొదలు పెరిగిపోయాయి. ఇవి అడవి పందులకు ఆవాసాలుగా మారుతున్నాయని రైతులు చెబుతున్నారు. పొలాల్లోకి అడవి పందులు చొర బడి పంటలను నాశనం చేసే ప్రమాదం ఉండటంతో సాగు చేయాలన్నా రైతులు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే వ్యవసాయ పెట్టుబడులు పెరిగి, ప్రకృతి వైపరీత్యాలతో రైతులు సతమతమవుతుండగా, ఈ అడవి పందుల బెడద వారికి మరో సమస్యగా మారింది.

- అడవి పందుల బెడదతో రైతుల బెంబేలు..సాగు చేయాలంటేనే భయం
- బీడు భూముల్లో పేరుకుపోయిన ముళ్ల చెట్లు తొలగించండి
- నీటిపారుదల శాఖ అధికారులు.. చెరువు పాలకవర్గం స్పందించాలి

అధికారులు స్పందిస్తేనే ఆయకట్టుకు మహర్దశ...! చెరువు కింద ఉన్న బీడు భూముల్లో విస్తరించిన ముళ్ల పొదలను తొలగిస్తే కొంతమేర సమస్యకు పరిష్కారం లభిస్తుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయకట్టు భూముల పరిస్థితిని పరిశీలించాలని కోరుతున్నారు. సంబంధిత శాఖ సిబ్బందితో పాటు స్థానిక పాలకవర్గం సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ముళ్ల పొదలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
సాగుకు భరోసా కల్పించండి...! వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న రైతులకు అడవి పందుల బెడద లేకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని కర్షకులు పేర్కొంటున్నారు. ముళ్ల పొదలను తొలగించి ఆయకట్టు పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు అడవి పందుల సంచారాన్ని నియంత్రించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. పచ్చని పంటలతో కళకళలాడాల్సిన ఆయకట్టు భూములు ముళ్ల పొదలతో నిండిపోతుంటే అధికారులు ఇంకా ఎందుకు స్పందించడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి తమ సాగుకు భరోసా కల్పించాలని ధర్మవరం చెరువు ఆయకట్టు రైతులు కోరుతున్నారు.



శివనగర్‌లో తాత్కాలిక బస్టాప్ ఏర్పాటు చేయాలి

ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన 8వ వార్డు కౌన్సిలర్ పల్లపు పెద్దక్క



ధర్మవరం నవంబర్ 10 మనంన్యూస్ : పట్టణంలోని శివనగర్‌లో గల టీటీడీ కల్యాణ మండపం సమీపంలో తాత్కాలిక బస్టాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ 7,8,9,10వ వార్డుల ప్రజలసౌకర్యం మేరకుఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.8వ వార్డు కౌన్సిలర్ పల్లపు పెద్దక్క ఆధ్వర్యంలో ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివనగర్ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు బస్సులు ఎక్కేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా వివరించారు. ప్రయాణికుల సౌకర్యార్థం టీటీడీ కల్యాణ మండపం సమీపంలో తాత్కాలిక బస్టాప్ ఏర్పాటు చేస్తే నాలుగు వార్డుల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని కోరారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పల్లపు రవీంద్ర, పల్లపు శివశంకర్, చింతమేకల శ్రీనివాసులు, జనసేన శ్రీనివాసులు, బాల మాలతి, హోటల్ సూరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

తమ్మడేపల్లి శ్రీ ఆంజనేయ స్వామి కార్తీకమాసం ప్రారంభం ప్రత్యేక పూజలు

– దేవస్థానం ధర్మకర్త రామకృష్ణరెడ్డి



అమరాపురం, నవంబర్ 10,మనంన్యూస్: అమరాపురం మండలం, తమ్మడేపల్లి గ్రామంలో వెలసిన కుంచిటి వక్కలిగర బసలేనారు గోత్రంనకు చెందిన వారి కట్టెమనే శ్రీ ఆంజనేయ స్వామి వారికి కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా మంగళవారం ప్రత్యేక విశేష పూజలు నిర్వహించినట్లు దేవస్థానం ధర్మకర్త ఎచ్. రామకృష్ణరెడ్డి తెలిపారు. స్వామి వారికి ఉదయం వివిధ అభిషేకములు, పంచామృతభిషేకం జరిపి, ప్రత్యేక అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం వితరణ చేసారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో దేవాలయం ప్రధాన అర్చకులు రామన్నస్వామి వారి రఘు స్వామి,దేవస్థానం కైవాడస్తులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



మడకశిర ప్రభుత్వ అస్పత్రిలో రక్తదాన శిబిరంనకు అనూహ్య స్పందన



మడకశిర, నవంబర్ 10,మనంన్యూస్: మడకశిర పట్టణంలోని ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరంనకు అనూహ్య స్పందన లభించిందని ప్రభుత్వ అస్పత్రి రక్తనిధి టెక్నీషియన్ చిట్టిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చుగర్భవతులు అనిమిక్ పేషెంట్స్‌ను దృష్టిలో ఉంచుకొని ఆసుపత్రిలో బ్లడ్ డొనేషన్ క్యాంపు కండక్ట్ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్‌మోహనబాబు టెక్నీషియన్‌రహంతుల్లాతో పాటు సినీ నటుడు చిరంజీవి అభిమానులుఅందరు కలసి 22యూనిట్స్‌రక్తం సేకరించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ ఆర్ఎంఓ ప్రభాకర్ నాయుడు,ఏఓ సాహిత్యరెడ్డి, టెక్నిషన్స్ చిట్టిబాబు, అనిల్, రహమతుల్లా,చిరంజీవి అభిమానులు, దాతలు, అస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

రూడ్ సెట్ ఆధ్వర్యంలో మహిళలకు బ్యూటీ పార్లర్ పట్ల శిక్షణ సద్వినియోగం చేసుకోండి

– ఎంపీడీఓ రామారావు



అమరావురం, నవంబర్ 10, మనంన్యూస్: రూడ్ సెట్ అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో ఇదే నెల 11నుండి డిసెంబర్ 8 వరకు మహిళలకు బ్యూటీ పార్లర్ పట్ల శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు అమరావురం ఎంపీడీఓ డి. రామారావు తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ అనంతపురము జిల్లా రూడ్ సెట్ ఆధ్వర్యంలో నిర్వహించే బ్యూటీ పార్లర్‌శిక్షణ తరగతులనునిరుద్యోగులైన మహిళలుఈసదావ కాశంను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలలో లబ్ధిపొందాలన్నారు. 19 సంవత్సరాలు నుండి 50సంవత్సరాలు మహిళలు అర్హులన్నారు. శిక్షణ కాలంలో భోజన వసతి పూర్తిగా ఉచితమన్నారు. గ్రామీణఅభివృద్ధి, స్వయం ఉపాధి శిక్షణ సంస్థ(రూడ్ సెట్)ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిక్షణ తరగతు లకు అనంతపురము జిల్లాకుచెందిన గ్రామీణయువతులుఅందరు అర్హులేన న్నారు. మరిన్నివివరాలకు 9618876060, 9492763484, 8977719005. సంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాల్సిందిగా ఎంపీడీఓ రామారావు కోరారు.

జడ్పీటీసీ గుండుమల చంద్రప్పకు ఘన సన్మానం

– టిడిపి మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు



మడకశిర, నవంబర్ 10,మనంన్యూస్: మడకశిర నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ ఘనవిజయంసాధించినగుండుమల చంద్రప్పను ఘనంగా సన్మానించి స్వీట్స్ తినిపించి హృదయ పూర్వక ఆర్థిక శుభాకాంక్షలు తెలియ జేసినట్లు మడకశిర మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీటీసీ గుండుమల చంద్రప్పతో పాటు కల్లుమర్రి ఎంపీటీసీ గా ఘన విజయం సాధించిన శ్రీమతి కె. శారదలకు కల్లుమర్రి టిడిపి శ్రేణులు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. అదేవిదంగా టిడిపి జడ్పీటీసీ, ఎంపీటీసీల గెలుపుకు అహర్నిశలు పాటు పడిన టిడిపి మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజుకు స్థానిక టిడిపి నాయకులు శాలువా కప్పి పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్లుమర్రి పంచాయతీ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

పెనుకొండ నవంబర్ 10 మనంన్యూస్ : మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో పెనుకొండ మండలం కోనాపురం గ్రామంలో మంగళవారం మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.టింబక్టు కలెక్టివ్ ఆర్థిక సహకారంతో మహాశక్తి ఆధ్వర్యంలో దుర్గాశక్తి సొసైటీ అధ్యక్షురాలు టి. ముంతాజ్, సీఈఓ జ్ఞానేశ్వరి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళలకు సంబంధించిన వివిధ చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గృహహింస, మద్యపానం కారణంగా మహిళలు, కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను టీమ్ సభ్యులు నాటిక రూపంలో ప్రదర్శించి వివరించారు.దుర్గాశక్తి సొసైటీ పెనుకొండ, సోమందేపల్లి మండలాల్లో మొత్తం 9,697 మంది సభ్యులతో పనిచేస్తూ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధితో పాటు మహిళా హక్కుల పరిరక్షణ కోసం కూడా కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గాశక్తి సొసైటీ పాలకవర్గ సభ్యులు, టీమ్ సభ్యులు, స్వశక్తి ప్రోగ్రామ్ మేనేజర్ గౌరి తదితరులు పాల్గొన్నారు.



కాలభైరవుని సన్నిధిలో వైభవంగా కూష్మాండ దీపోత్సవం

■ సోమవతి అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు ■ రెండు రోజుల పాటు కంకణధారణ, మహా అన్నదానం



ధర్మవరం నవంబర్ 10 మనంన్యూస్ : పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్తీకమాసంలో వచ్చిన పవిత్ర సోమవతి అమావాస్యను పురస్కరించుకుని ఆలయంలో రెండు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా కంకణధారణ, అభిషేకాలు, అర్చనలు, మహా అన్నదానం చేపట్టారు.ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కూష్మాండ దీపోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాలభైరవస్వామి వారి ఎదుట ఉప్పుపై నవధాన్యాలను పోసి, వాటిపై బూడిద గుమ్మడికాయలను ఉంచి దీపాలను వెలిగించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు ధర్మవరం పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బూడిద గుమ్మడికాయలపై దీపాలు వెలిగించడం వల్ల జాతక దోషాలు, నరదిష్టి, ఇతర పీడలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.రెండు రోజుల పాటు నిర్వహించిన పూజల అనంతరం స్వామివారి పాదాల చెంత ఉంచి పూజించిన పవిత్ర రక్షా కంకణాలు, గుమ్మడికాయలు, కొబ్బరి కాయలను భక్తులకు అందజేశారు. అనంతరం





ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగాఆలయ పూజారిధనుంజయ్ ఆచారి మాట్లాడుతూకార్తీకమాసంలో సోమవారంవచ్చే అమావాస్యను సోమవతి అమావాస్యగా పిలుస్తారని తెలిపారు. ఈ పర్వదినం పితృదేవతల ఆశీస్సులు పొందేందుకు,సకల దోషాల నివారణకు విశిష్టమైనదని పేర్కొన్నారు. ఈ రోజున కాలభైరవస్వామి సన్నిధిలో ప్రత్యేక పరిహార పూజలు నిర్వహించడం వల్ల జాతక దోషాలు, నరదిష్టి తొలగిపోతాయని భక్తుల నమ్మకమన్నారు. కార్తీకమాసం మొత్తం ఆలయంలో ప్రతి సోమ, మంగళ, శనివారాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

త్రాగు నీటి సమస్య పరిష్కారం

గుడిబండ నవంబర్ 10 మనంన్యూస్ : గుడిబండ మండలం మోపురు గుండు గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉండడం వల్ల స్థానిక జడ్పిటి సభ్యులు లక్ష్మీదేవమ్మ సురేష్ ఎంపీటీసీ టు జ్యోతి వెంకటరమణ మంగళవారం ట్యాంకర్ల ద్వారా గ్రామానికి తాగునీరు అందించి సమస్యను పరిష్కరించారు. ఇందుకు సహకరించిన మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి జెడ్పిటిసి సురేష్ కు మోపురుగుండు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.



పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

ఎల్ఆర్ఎస్ అనుమతుల్లో జాప్యం చేయొద్దు.. అధికారుల ఆదేశం



రాయదుర్గం, నవంబరు 10 మనంన్యూస్ : స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో అనంతపురం ప్రాంతీయ పట్టణ ప్రణాళిక ఉపసంచాలకులు, మున్సిపల్ కమిషనర్ పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూముల క్రమ బద్ధీకరణ పథకం అమలు, భవన నిర్మాణ అనుమతుల దరఖాస్తులపై సమీక్ష చేపట్టారు.ఆన్‌లైన్‌లో లోటు రుసుము చెల్లించిన ఇద్దరు దరఖాస్తుదారులకు ఎల్ఆర్ఎస్ అనుమతి పత్రాలను అందజేశారు. పెండింగ్‌లో ఉన్న అన్ని భూముల క్రమ బద్ధీకరణ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని వార్డు ప్రణాళిక కార్యదర్శులను ఆదేశించారు. 2020 భూముల క్రమబద్ధీకరణ పథకం కింద ప్రాథమిక లేఅవుట్ అనుమతులకు సంబంధించిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సిద్ధం చేయాలని సూచించారు.అలాగే భవన నిర్మాణ అనుమతులను సకాలంలో మంజూరు చేయాలని, ప్రజలకు ఎలాంటి జాప్యం లేకుండా సేవలు అందించాలని స్పష్టం చేశారు. ప్రకటనల పన్ను బకాయిల వసూలుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, పట్టణ ప్రణాళిక పర్యవేక్షకుడు మురళీమోహన్, జీ1, సహాయ పట్టణ ప్రణాళిక కార్యదర్శులు అజయ్, మధు, షఫీతో పాటు ప్రాంతీయ పట్టణ ప్రణాళిక ఉప సంచాలకుల కార్యాలయానికి చెందిన సాంకేతిక సహాయకుడు రాజు పాల్గొన్నారు.

హిందూ-ముస్లింల ఐక్యతకు ప్రతీక టిప్పు సుల్తాన్

– రాయదుర్గంలో ఘనంగా మైసూరు పులి 276వ జయంతి వేడుకలు



రాయదుర్గం నవంబర్ 10 మనం న్యూస్ : పట్టణంలోని ఆత్మకూరు వీధిలో మంగళవారం ఉదయం మైసూరు పులి టిప్పు సుల్తాన్ 276వ జయంతి వేడుకలను ఖాజీ సైఫుల్లా, టిప్పు సుల్తాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మైనార్టీ హక్కుల పరిరక్షణ వేదిక కార్యదర్శి బి.ఎం. నాదేఆలి ముఖ్య అతిథిగా హాజరై టిప్పు సుల్తాన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా టిప్పు సుల్తాన్ ధైర్యంగా పోరాడి మైసూరు పులిగా గుర్తింపు పొందారని తెలిపారు. తన పాలనలో మసీదులతో పాటు దేవాలయాల నిర్మాణానికి కూడా ప్రాధాన్యత ఇచ్చారని, హిందూ, ముస్లింల పట్ల సమాన ఆదరణ చూపారని పేర్కొన్నారు. ప్రజలమధ్య మతసామరస్యం, ఐక్యతకు ప్రాధాన్యత ఇచ్చిన పాలకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.ఆంగ్లేయులు, నిజాం నవాబు కలిసి శ్రీరంగపట్నంపై దాడి చేయగా, సన్నిహితుల నమ్మకద్రోహం కారణంగా టిప్పు సుల్తాన్ ఓటమి చవిచూశారని వివరించారు. చివరకు 1799 మే 4నశ్రీరంగపట్నంయుద్ధంలో వీరమరణం పొందారని గుర్తుచేశారు. అనేక మంది అణగారిన వర్గాల వారికి ఆయన ఆశ్రయం కల్పించారని తెలిపారు. టిప్పుసుల్తాన్ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని, రాయదుర్గంలో హిందూ, ముస్లిం సోదరులుమతసామరస్యంతో కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. రాజకీయ నాయకులు అన్ని వర్గాల ప్రజలకు చట్టసభల్లో సముచిత రాజకీయఅవకాశాలు కల్పించాలని కోరారు.అనంతరం ఖాజీ సైఫుల్లా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం అధ్యక్షుడు షర్మాస్, వార్డు సభ్యురాలు జీనత్, యువకులు అమన్, రహీం,ముస్లింమతపెద్దలుతదితరులు పాల్గొన్నారు.

ఓటు వేయడం తెలుసు.. బ్యాలెట్‌పై అవగాహనేదీ...?



- జడ్పీటీసీ ఎన్నికల్లో 23,180 ఓట్లు వృథా
- 5,884 నోటా.. 17,292 చెల్లని ఓట్లు
- పంచాయతీ ఎన్నికల వేళ అవగాహన కల్పించాలంటున్న ప్రజా సంఘాలు

ధర్మవరం, నవంబరు 10 (మనంన్యూస్): ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదే. అయితే బ్యాలెట్‌పై ఓటు వేసే విధానంపై అవగాహన లేకపోవడంతో వేలాది ఓట్లు వృథా అవుతున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాలోని 32 మండలాల్లో జరిగిన జడ్పీటీసీ ఎన్నికల్లో 5,884 మంది నోటాకు ఓటు వేయగా, 17,292 ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి. మొత్తంగా 23,180 ఓట్లు నిరుపయోగమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో అభ్యర్థుల గెలుపోటముల మధ్య స్వల్ప మెజార్టీలు నమోదైన నేపథ్యంలో ఈ గణాంకాలు చర్చనీయాంశంగా మారాయి. బ్యాలెట్‌పై ఓటు వేసే విధానంపై అవగాహన లేకపోవడమే చెల్లని ఓట్లకు ప్రధాన కారణమని ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. గొట్లూరు గ్రామపంచాయతీ లో ఎంపీటీసీ వైకాపా అభ్యర్థి సుధీర్ కుమార్ రెడ్డికి 1573 ఓట్లు వేశారు. అదేవిధంగా తన ప్రత్యర్థి తెదేపా ఎంపీటీసీ శ్రీనివాసులకు 1597 ఓట్లు వేశారు. వారి మధ్య కేవలం 33 ఓట్ల మధ్య తెదేపా విజయం సాధించారు. నోటా ఓట్లు 26 , చెల్లని ఓట్లు 75 పడినట్లు అధికారులు నమోదు చేశారు. రేగాటపల్లి ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపోటముల సమానంగా రావడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది, అనంతరం మళ్లీ రీకౌంటింగ్ చేయడంతో జనసేన పార్టీ అభ్యర్థి రెండు ఓట్లు తేడాతో గెలిచినట్లు అధికారులు ధృవీకరించారు.త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు ఇప్పటి నుంచే గ్రామస్థాయిలో అవగాహనకార్యక్రమాలుచేపట్టాలని కోరుతున్నారు. బ్యాలెట్‌పై ఓటు వేసే విధానం, నోటా వినియోగం, ఓటు చెల్లకుండా పోయే సందర్భాలపై యువత, వృద్ధులు,గ్రామీణఓటర్లకు వివరించాలని సూచిస్తున్నారు.గతఎన్నికల్లోజరిగినపొరపాట్లు పునరావృతం కాకుండా ప్రతి ఓటరూ తమ హక్కును సక్రమంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.



జడ్పిటిసి ఎంపీటీసీలకు సన్మానం

- శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



ఆత్మకూరు నవంబర్ 10 మనంన్యూస్ : మండల కేంద్రం ఆత్మకూరులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి నాయకులు జెడ్పిటిసి ఎంపిటిసి లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ శ్రీనివాసులు అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభించారు మండలంలో జడ్పిటిసి బండి భారతి ఎంపీపీ అభ్యర్థి మల్లికార్జున్ రెడ్డి ఎనిమిది మంది ఎంపీటీసీ సభ్యులు మొత్తంగా తొమ్మిది ఎంపీటీసీలు విజయం సాధించడం హర్షనీయమన్నారు మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు అనంతరం పూలమాలలు శాలువాలు పుష్పగుచ్చాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శశాంక్ చౌదరి కందుల ఓబులపతి దాసు బాబా వెంకటనారాయణ మంద హక్కుల్నా సనప రఘునాథ్‌రెడ్డి కాంతా మూడిండ్ల ఆదెప్పవెంకటేశులు మనోహర్‌ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మ ఏకాంత వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు

బాలుడి వైద్యానికి వైఎస్ జగన్ రూ.5 లక్షల ఆర్థిక సాయం

- జగన్ ఆదేశాల మేరకు ఆసుపత్రికి వెళ్లి చెక్కు అందజేసిన మెట్టు విశ్వనాథరెడ్డి

కణేకల్ నవంబరు 10 మనంన్యూస్ : అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించారు.ఆ బాలుడు రాయదుర్గం నియోజకవర్గం, కణేకల్లు మండలం యర్రగుంట గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థి మహమ్మద్ బిలాల్ ప్రస్తుతం బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇటీవల ఆసుపత్రిని సందర్శించిన వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని బాలుడి తల్లిదండ్రులు కలిసి తమ కుమారుడి వైద్య పరిస్థితిని వివరించారు. వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నామని, ఆర్థిక సాయం అందించాలని కోరారు. వారి విజ్ఞప్తికి స్పందించిన జగన్ బాలుడి కుటుంబానికి అండగా ఉంటానని హామీఇచ్చారు.ఈ నేపథ్యంలో జగన్‌ఆదేశాల మేరకు మంగళవారం రాయదుర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త మెట్టు తనయుడు యువనాయకుడు, ఆపార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మెట్టు విశ్వనాథరెడ్డి బెంగళూరులోని మణిపాల్‌ఆసుపత్రినిసందర్శించిబాలుడు బిలాల్‌ను



పరామర్శించారు. అనంతరం జగన్ తం పున రూ.5లక్షల చెక్కునుబాలుడి తల్లిదండ్రులకు అందజేశారు.బాలుడిఆరోగ్య పరిస్థితినిఅడిగితెలుసుకుని, మెరుగైనవైద్యంఅందించాలని ఆకాంక్షించారు.

చిక్కబళ్లాపుర కుంచిటి వక్కలిగర సంస్థాన పీఠాధిపతి శ్రీశ్రీ మంగళనాథ వారి దీవెనలు అందుకున్న అమరాపురం 1ఎంపీటీసీ రాఘవేంద్ర



అమరాపురం, నవంబర్ 10,మనంన్యూస్: కర్నాటకలోని చిక్కబళ్లాపుర కుంచిటి వక్కలిగర సంస్థాన పీఠాది పతి శ్రీ శ్రీ మంగళనాథ స్వామి వారిని అమరాపురం 1 ఎంపీటీసీ టి. రాఘవేంద్ర మర్యాద పూర్వకంగా కలసి స్వామి వారి ఆసిశీస్సులు పొందారు. ఇటీవలే జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అమరాపురం 1 తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన టి. రాఘవేంద్ర శ్రీశ్రీ మంగళనాథ స్వామీజీ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామీజీకి శాలువా కప్పి, పూల హారం వేసి భక్తిశ్రద్ధలతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వామీజీ ఎంపీటీసీ రాఘవేంద్రకు శాలువా కప్పి మనసారా ఆశీర్వదించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను చేపట్టాలని నిండుమనసుతో దీవించారు. వీరి వెంట నాగవ్వనహళ్లి యు. మంజునాథ్ గౌడ పాల్గొన్నారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన కొత్తపల్లి తిమ్మరాజు

- 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 15 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం

బొమ్మనహాళ్ నవంబర్ 10 మనంన్యూస్ : మండలంలో ఇటీవల జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి ఆ పార్టీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి తిమ్మరాజు కీలక పాత్ర పోషించారు. మండల వ్యాప్తంగా పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా గ్రామగ్రామాన విస్తృతంగా పర్యటిస్తూ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రచారంలో చురుకుగా వ్యవహరించారు.మండల పరిధిలోని 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 15 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించగా, ఒక స్థానంలో మాత్రం స్వల్ప మెజార్టీతో ప్రతిపక్ష అభ్యర్థి గెలుపొందారు. ఈఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి తిమ్మరాజు చేసిన కృషిని ఆయన అనుచరులు,పార్టీ శ్రేణులుప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కొత్తపల్లి తిమ్మరాజు ఇంటి ఆవరణలో పెద్ద ఎత్తున



ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనమిత్రులు, అభిమానులు, శ్రేయో భిలాషులు గజమాలతో సత్కరించి, శాలువా కప్పి ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థినికి ఆర్థిక సాయం

బొమ్మనహాళ్ నవంబర్ 10 మనంన్యూస్ : మండలం దర్గా హోన్నూరు గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థినికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కేపీ. వన్నూరు స్వామి ఆర్థిక సహాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. కళాశాల చదువుకు సంబంధించిన ఫీజు చెల్లించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన విద్యార్థినికి కొంత నగదు సహాయం అందజేశారు. పేదరికం కారణంగా విద్యకు దూరంకాకూడదనే ఉద్దేశంతోవిద్యార్థినికి అండగానిలిచారు. చదువు కోవాలనే ఆసక్తి, పట్టుదల ఉన్న విద్యార్థులకు సమాజంలోని దాతలు తమ వంతు సహకారం అందిస్తే వారి భవిష్యత్తుకు ఎంతో మేలు జరుగుతుందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. ఆపద సమయంలో తమ కుమార్తె చదువుకు ఆర్థికంగా తోడ్పాటు అందించిన కేపీ. వన్నూరు స్వామికి విద్యార్థిని తల్లిదండ్రులు ప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేశారు. ఆయన అందించిన సహాయంతమ కుటుంబానికి ఎంతోఊరటనిచ్చిందని ఆనందంవ్యక్తం చేశారు.



ప్రాదేశిక ఎన్నికల్లో చిందనూరు మార్క్

అనంతపురం నవంబర్ 10 మనంన్యూస్ : అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం లోని డి హిరే హాల్ జెడ్పిటిసి కి జరిగిన ఎన్నికల్లో ఆది నుంచి ఆద్యంతం వరకు బిఎస్పి పార్టీ తన ఉనికిని చాటుకుని ప్రధాన పార్టీలైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిజెపి లకు ముచ్చెమటలు పోయింది బీఎస్పీ పార్టీ జడ్పిటిసి ఎన్నికల్లో 570 ఓట్లు సాధించి ఇరు పార్టీలకు ముచ్చెమటలు పోయించి తన ఉనికిని చాటుకోడమే కాకుండా ఒక రూపాయి కూడా ఓటర్లకు ఇవ్వకుండా కేవలం ప్రజాబలంతో సాధించిన ఈ ప్రజా తీర్పు చాలా నిర్ణయాత్మకమైనదని బిఎస్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రాయదుర్గం నియోజకవర్గం ఇన్చార్జ్ చిందనూర్ నాగరాజు ఉద్వేగ భరితంగా తెలిపారు గెలుపోటములు బీఎస్పీ పార్టీకి అత్యంత సహజమని కాకపోతే రాయదుర్గం నియోజకవర్గం లో గెలుపోటములు శాసించే విధంగా బిఎస్పీ పార్టీ



ఎదిగిందని అదేవిధంగా అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారంకోసం ఎల్లవేళలాకృషి చేస్తూ అనునిత్యం ప్రజా ఆశీస్సులు పొంది బీఎస్పీ పార్టీ మరింత అభివృద్ధి చెందే దిశగా ప్రణాళికలు రూపొందించేస్తామనిఆయనసమావేశంలో మాట్లాడారు.

- గెలుపు ఓటమి శాసించిన బహుజన్ సమాజ్ పార్టీ
- డి హీరోహాల్ మండలం జడ్పిటిసి ఎన్నికల్లో కేవలం బిజెపికి 402 మెజార్టీ
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు బిజెపి గెలుపు ఓటములను బిఎస్పి శాసించింది
- ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతలూరు నాగరాజు
- డి హీరోహాల్ మండలం జడ్పిటిసి ఎన్నికల్లో 726 ఓట్లు సాధించిన బహుజన్ సమాజ్ పార్టీ

గ్రామ పంచాయతీల్లో రిజర్వేషన్ల ఖరారు..

వార్డుల వారీగా వివరాలు సిద్ధం

– సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి



గాండ్లపెంట, నవంబర్ 10 (మనం న్యూస్):గాండ్లపెంట మండల పరిధిలోని గ్రామ పంచాయతీలకు సంబంధించి సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల రిజర్వేషన్లను ఎన్నికల కమిషన్ ఖరారు చేసింది. ఈ మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వార్డుల సంఖ్య ఆధారంగా వార్డు నెంబర్ల వారీగా రిజర్వేషన్ల వివరాలను సిద్ధం చేసినట్లు ఎంపీటీవో రామకృష్ణ తెలిపారు.ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్ స్థానంతో పాటు వార్డు సభ్యుల స్థానాలకు ఏయే రిజర్వేషన్లు వర్తిస్తాయనే వివరాలను రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన రిజర్వేషన్ల వివరాలను సిద్ధం చేసే ప్రక్రియ పూర్తయిందని పేర్కొన్నారు.రిజర్వేషన్ల ఖరారుతో గ్రామ పంచాయతీల్లో స్థానిక ఎన్నికలకు సంబంధించిన తదుపరి ప్రక్రియకు మార్గం సుగమమైంది.

గుడ్డం ప్రాంతంలో కోతుల బెడదను అరికట్టండి



హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 10: హిందూపురం మునిసిపల్ పరిధిలో గుడ్డం (త్యాగరాజనగర్, శాంతినగర్, ఆర్టీసీ కాలనీ) ప్రాంతంలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇటీవల ఆ ప్రాంతంలో ఇద్దరు పసికందులపై కోతులు దాడి చేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.ఈ విషయాన్ని స్థానిక ప్రజలు ఐటీడీపీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ నవీన్ కమీషనర్ మల్లికార్జున దృష్టికి తీసుకురావడంతో, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ కు మంగళవారం వినతిపత్రం అందజేయడం జరిగింది.ప్రజల భద్రతే మా ప్రధాన బాధ్యత. ముఖ్యంగా చిన్నపిల్లలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఈ సమస్యకు వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపించాలని అధికారులను కోరడం జరిగింది.

గాంధీనగర్‌లో డ్రైనేజీల శుభ్రం



హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 10: విందావ్యవహారం పట్టణంలోని 40వ వార్డు గాంధీనగర్‌లో డ్రైనేజీల శుభ్రత, పూడికతీత పనులు చేపట్టారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలు, కూటమి నాయకుల సూచనల మేరకు ఈ పనులు నిర్వహించారు. వార్డు కూటమి ఇన్‌చార్జ్, జనసేన పార్టీ నాయకుడు చక్రవర్తి (చక్రి) ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీలను శుభ్రం చేశారు. పూడికతీత పనులను చక్రి స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చక్రవర్తి (చక్రి) మాట్లాడుతూ.. హిందూపురం పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.

గడపగడపకూ ఆత్మీయ పలకరింపు..

– ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన,4, ఎంపీటీసీ ప్రసన్నకుమారి

నార్పల నవంబర్ 10 మనం న్యూస్: 4వ ఎంపీటీసీ ప్రసన్నకుమారి తనను గెలిపించిన ప్రజల వద్దకు గడపగడపకూ వెళ్లి ఆత్మీయంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ప్రేమాభిమానాలను ఎప్పటికీ మరిచిపోననివారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.



ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు

– జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

– కూలీలకు వేతనాల చెల్లింపులో జాప్యం ఉండకూడదు.. పనుల్లో పారదర్శకత తప్పనిసరి



పుట్టపర్తి, నవంబర్ 10, మనం న్యూస్: అధికారుల పనితీరును పరిశీలించడమే కాదు.. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న సేవలను పర్యవేక్షించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ఆకస్మిక తనిఖీలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో సోమవారం పుట్టపర్తిలోని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అభివృద్ధి పనులు, ఉపాధి హామీ పథకం అమలు తీరుపై అధికారులతో సమీక్షించారు.ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని, చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి ప్రయోజనం చేకూర్చే ఫారంపాండ్లు, కందకాలు, నీటి నిల్వ నిర్మాణాల పనులకు ప్రాధాన్యత



ఇవ్వాలని సూచించారు.

ఈ సందర్భంగా కార్యాలయంలో సిబ్బంది హాజరు పట్టికలు, హాజరు రిజిస్టర్లు, ఈ–కార్యాలయ ఫైళ్ల పురోగతిని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల నుంచి అందే అర్జీలు, సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రతి పనిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే దిశగా జలవనరుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, నాటే కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ విజయ్ ప్రసాద్‌కు సూచించారు. ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా సామాజిక తనిఖీలను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ పథకాల లక్ష్యం ప్రజలకు పూర్తిస్థాయిలో చేరాలంటే అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఈ తనిఖీలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ విజయ్ ప్రసాద్, సహాయ ప్రాజెక్టు డైరెక్టర్లు, ఏపీవోలు, కార్యాలయ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెదేపా నేత ఎం.హెచ్ లక్ష్మి నారాయణ రెడ్డికి మాతృవియోగం

– నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు

పామిడి నవంబర్ 10 మనం న్యూస్ స్థానిక పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎంహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి తల్లి మరణించింది,.ఈ సమాచారం తెలుసుకొన్న గుంతకల్లు మాజీ శాసనసభ్యులు జితేంద్ర గౌడ్,మరియు టీడీపీ నాయకులు లక్ష్మీ నారాయణ రెడ్డి స్వగృహానికి వెళ్లి ఆమెకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులును పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ యాదవ్, జిలాన్, కేశప్ప, బండి లక్ష్మిదేవి,రంగా,పామిడి, గుంతకల్లు,గుత్తి మండలం పట్టణం టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కోతి ఒక్కటే.. గ్రామమంతా గజగజ!

– యర్రయ్యగారిపల్లిలో నెల రోజులుగా ఒంటరి కోతి స్వైరవిహారం

– మనుషులే లక్ష్యంగా దాడులు.. ఆరుగురికి పైగా గాయాలు!

– వీధుల్లోకి రావాలంటేనే వణుకు.. అటవీశాఖ ఎప్పుడు స్పందిస్తుందో?



గోరంట్ల, నవంబర్ 10, మనం న్యూస్: ఊరిలో వందలాది మంది జనం ఉన్నా.. అందరినీ భయపెట్టడానికి ఒక్కటే సరిపోతోంది! గుంపుగా వస్తేనే కోతుల బెడద అనుకుంటే.. యర్రయ్యగారిపల్లిలో మాత్రం ఒంటరి కోతి గ్రామాన్నే గడగడలాడిస్తోంది. వీధిలో కనిపిస్తే చాలు.. ఎప్పుడు మీద పడుతుందో, ఎవరిని గాయపరుస్తుందో తెలియని పరిస్థితి. పిల్లల ఆటలకు, పెద్దల నడకలకు అడ్డుకట్ట వేస్తూ నెల రోజులుగా గ్రామంలో ఈ కోతి సృష్టిస్తున్న హడావుడి ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గోరంట్ల మండల పరిధిలోని యర్రయ్యగారిపల్లిలో గత నెల రోజులుగా ఓ ఒంటరి కోతి తిష్టవేసి గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. సాధారణంగా కోతులు ఆహారం కోసం ఇళ్ల వద్దకు రావడం, చెట్లపై గెంతుతూ తిరగడం సహజం. కానీ ఇక్కడి కోతి మాత్రం ఆహారం కోసం తిరగడం కంటే మనుషులపై దాడులకే ఎక్కువగా పాల్పడుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. ఎలాంటి ముందస్తు సంకేతం లేకుండా ఒక్కసారిగా మీదకు దూకి కొరకడంతో పలువురు గాయపడినట్లు సమాచారం.

ఇప్పటికే చిన్నపిల్లలు, పెద్దలు కలిపి సుమారు ఆరుగురు నుంచి ఏడుగురు వరకు కోతి దాడిలో గాయపడినట్లు తెలుస్తోంది. దీంతో గ్రామంలో ఎవరికి వారు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా పిల్లలను బయటకు పంపాలన్నా, వృద్ధులు వీధుల్లో తిరగాలన్నా కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కోతి ఎక్కడ మాటువేసి ఉంటుందో తెలియక ప్రజలు జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ఒంటరిగా సంచరిస్తూ ఇంతటి దూకుడు ప్రదర్శిస్తుండటంతో ఈ కోతి ప్రవర్తనపై గ్రామస్తుల్లో రకరకాల చర్చలు సాగుతున్నాయి. అసలు దాని ప్రవర్తనలో ఇంతటి మార్పు ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదని అంటున్నారు. అయితే కారణం ఏదైనా ప్రజల ప్రాణాలకు, ముఖ్యంగా చిన్నారులకు ప్రమాదం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. నెల రోజులుగా కొనసాగుతున్న ఈ సమస్యపై అటవీశాఖ అధికారులు తక్షణమే దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కోతిని సురక్షిత పద్ధతుల్లో పట్టుకుని జనావాసాలకు దూరంగా తరలించే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకప్పుడు కోతుల గెంతులు చూస్తూ సరదాగా గడిపిన గ్రామస్తులు.. ఇప్పుడు అదే కోతి కనిపిస్తే దారి మార్చుకుంటున్నారు. ఊరంతా ఒక్క కోతి గుప్పిట్లో చిక్కుకున్నట్లుగా పరిస్థితి మారింది. మరి ఈ కోతి భయానికి అటవీశాఖ ఎప్పుడు ముగింపు పలుకుతుందో.. లేక మరో ఘటన జరిగే వరకు ఎదురుచూస్తుందో చూడాలి!



టిప్పు సుల్తాన్ జయంతి వేడుకల్లో కౌన్సిలర్ ఇందాద్‌కు ఘన సన్మానం

హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 10: మహావీరుడు, షహీద్ టిప్పు సుల్తాన్ జయంతి సందర్భంగా హిందూపురం పట్టణంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన 2026 హిందూపురం మున్సిపల్ ఎన్నికల్లో 25వ వార్డు నుంచి టీడీపీ కౌన్సిలర్‌గా భారీ మెజార్టీతో విజయం సాధించిన ఎం.డి.ఎస్. ఇందాద్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన సుమారు 18 మంది కౌన్సిలర్లుగా ఎన్నిక కావడం విశేషమని పేర్కొన్నారు.అనంతరం కౌన్సిలర్ ఎం.డి.ఎస్. ఇందాద్ మాట్లాడుతూ, తన విజయానికి సహకరించిన 25వ వార్డు ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

కత్తితో దాడి కేసులో నిందితుడి అరెస్ట్. రిమాండ్ కు తరలింపు



పామిడి నవంబర్ 10 మనం న్యూస్: స్థానిక పట్టణంలోని మెయిన్ బజార్‌లోని బొడ్రాయి దగ్గర ఈ నెల 8వ తేదీ రాత్రి డబ్బుల వ్యవహారంలో జరిగిన వాగ్వాదం నేపథ్యంలో మురళీధర్ గుప్తాపై జిట్టా మంగళ ఎర్రిస్వామి అనే వ్యక్తి కత్తితో దాడి చేసినాడు, అని స్థానికులు తెలిపిన సమాచారం మేరకు, విచారణ చేపట్టి
బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు, ఈరోజు ఉదయం నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆజ్ఞ మేరకు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించిన ఆపై పోలీసులు జైలుకు తరలించారని వారు తెలిపారు , ఇలాంటి దాడులకు ఎవరైనా ఎలాంటి వారైనా పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసులు సీఐ మనోహర్ తెలిపారు.

కుందుర్పి మండలంలో చిరుత సంచారం ...

- రైతుల్లో భయ ఆందోళన

కుందుర్పి, నవంబర్ 10 మనం న్యూస్ :
కుందుర్పి మండలంలోని బొమ్మజ్జిపల్లి, బి.కొత్తూరు, బసాపురం గ్రామాల పరిసర ప్రాంతాల్లో మంగళవారం చిరుత సంచరి స్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. రాత్రి వేళల్లో గ్రామ శివార్లలో, పొలాల వద్ద చిరుత కనిపించిందన్న సమాచారంతో రైతులు,ఆయా గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పశువులను మేపేందుకు వెళ్లే రైతులు, రాత్రి పూట పొలాల్లో ఉండే వారు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. చిరుత సంచారం నేపథ్యంలో గ్రామస్తులు ఒంటరిగా బయటకు వెళ్లవద్దని, పిల్లలను ఒంటరిగా వదలవద్దని, పశువులను సురక్షిత ప్రదేశంలో ఉంచాలని కోరుతున్నారు. చిరుత కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంపై అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి చిరుత సంచారాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



'మనం' వార్తతో కదిలిన యంత్రాంగం.. జెండా నిర్మాణానికి మహర్దశ

- సోమవారం (నవంబర్ 09) ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారుల స్పందన
- పిచ్చిమొక్కలు,పొదల తొలగింపు.. జాతీయ జెండా పరిసరాల్లో పారిశుధ్య పనులు
- కమిషనర్ వి.మల్లికార్జున చొరవతో తక్షణ చర్యలు







హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 10:
ఒక వార్త అధికారుల దృష్టిని కదిలించింది.. నిర్లక్ష్యపు నీడలో ఉన్న జాతీయ జెండా నిర్మాణం వద్ద పారిశుధ్య పనులకు శ్రీకారం చుట్టించింది! దేశ గౌరవానికి ప్రతీకగా నిలవాల్సిన త్రివర్ణ పతాక నిర్మాణం చుట్టూ పిచ్చిమొక్కలు, పొదలు పెరిగి అపరిశుభ్రత నెలకొన్న దుస్థితిపై సోమవారం (నవంబర్ 9) 'మనం' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ యంత్రాంగం స్పందించింది. వార్త వెలువడిన వెంటనే స్పందించిన అధికారులు పరిసరాలను శుభ్రం చేయించి తమ చొరవను చాటుకున్నారు. హిందూపురం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా నిర్మాణం నిర్వహణ లేక పిచ్చిమొక్కలు, పొదల మధ్య కనిపిస్తున్న దుస్థితిని 'జెండా నిర్మాణానికి ఈ దుస్థితా.. అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం!' అనే శీర్షికతో సోమవారం 'మనం'లో ప్రత్యేక కథనంగా ప్రచురించారు. జాతీయ జెండా అంటే కేవలం ఓ నిర్మాణం కాదని, అది దేశ గౌరవానికి, సమైక్యతకు ప్రతీక అని, అలాంటి జెండా పరిసరాలే అపరిశుభ్రంగా ఉంటే బాధ్యత ఎవరిదంటూ కథనం ద్వారా అధికారులను ప్రశ్నించారు. గతంలోనూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తాత్కాలిక శుభ్రతకే పరిమితమవుతున్న తీరును వెలుగులోకి తెచ్చారు. ఈ కథనంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున వెంటనే మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. జాతీయ జెండా నిర్మాణం చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, పొదలను తొలగించి పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించారు. సమస్యను గుర్తించిన వెంటనే సిబ్బందితో పనులు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యను వార్త రూపంలో వెలుగులోకి తీసుకురావడంతో అధికార యంత్రాంగంలో కదలిక రావడం మరోసారి చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ జెండా దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. జాతీయ జెండా పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, జెండాకు తగిన గౌరవం కల్పించేలా మున్సిపల్ సిబ్బంది నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, వాటి పరిష్కారానికి అధికారుల దృష్టిని ఆకర్షించడంలో పత్రికల పాత్ర కీలకమని ఈ ఘటన మరోసారి నిరూపించింది. అయితే వార్తకు స్పందించి ఒక్కసారి శుభ్రం చేయించడంతోనే సరిపెట్టకుండా,ఇకపై జాతీయ జెండా పరిసరాల్లో నిరంతర పారిశుధ్య నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.
సోమవారం అక్షరాల్లో వినిపించిన ప్రజల ఆవేదన.. మంగళవారం అధికారుల చర్యల్లో కనిపించింది! 'మనం' ప్రచురించిన కథనానికి స్పందనగా జెండా పరిసరాలు శుభ్రపడటం వార్తా ప్రభావానికి నిదర్శనం. దేశ గౌరవానికి ప్రతీకైన త్రివర్ణ పతాకం పరిసరాల పరిశుభ్రత ఇకపై నిరంతరం కొనసాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

రైతు బజార్‌కు మహర్దశ ఎప్పుడో..?

పనులపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి!

- నిర్మాణంలో జాప్యానికి చెక్.. శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం.. త్వరగా అందుబాటులోకి తేవాలని ఆదేశం

పుట్టపర్తి, నవంబర్ 10, మనం న్యూస్: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించాలి.. వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉండాలి.. రైతులకు, కొనుగోలుదారులకు ఒకే వేదికగా నిలవాల్సిన రైతు బజార్ నిర్మాణం ఇక ఆలస్యం కాకూడదనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం కదిలింది. జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని కర్ణాటకనాగేపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న నూతన రైతు బజార్ పనులపై జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం ఆయన స్వయంగా నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న పనులను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు బజార్ అందుబాటులోకి రావాలంటే భవనాల నిర్మాణమే కాకుండా అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ పూర్తిస్థాయిలో కల్పించాలన్నారు. బోరుబావిలో ఇసుక పూడిక చేరడంతో మోటారు పనిచేయడం లేదని గుర్తించి, ప్రత్యామ్నాయంగా మున్సిపల్ శాఖ





ద్వారా తక్షణమే రెండు నుంచి మూడు తాగునీటి కనెక్షన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో భూగర్భ నీటి సంపు నిర్మించి, మున్సిపల్ శాఖ నిర్మిస్తున్న మరుగుదొడ్లపై ఏర్పాటు చేసే నీటి ట్యాంకుకు నిరంతర నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
రైతు బజార్ ఆవరణలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, ప్రతి షెడ్డు మధ్యలో ప్రజలు, రైతులు సులభంగా రాకపోకలు సాగించేందుకు పేవర్ రాళ్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన సెమీ స్ట్రక్చర్ వేదికలను ఇసుకతో నింపి, చదును చేసే పనులను వెంటనే పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ డీఈ, సాంకేతిక అధికారులకు స్పష్టం చేశారు. రైతు బజార్ నిర్మాణం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రావాలంటే శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. పనుల్లో జాప్యానికి తావులేకుండా నిర్దేశించిన పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని, అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఏడీ హాఫిజుల్లా, మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు, విద్యుత్ శాఖ అధికారులు, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

- జామపండు కోసం వెళ్లిన ఆరేళ్ల చిన్నారిపై వృద్ధురాలి అమానుషం..
- రాతితో దాడి.. ప్రాణాపాయ స్థితిలో అల్బియా!
- జామ పండు కోసం వెళ్లిన చిన్నారి.. మృత్యువుతో పోరాటం..
- ఆరేళ్ల అల్బియాపై వృద్ధురాలి కర్కశ దాడి.. తలకు తీవ్ర గాయాలు, అనంతపురం ఆసుపత్రికి తరలింపు

జామపండు కోసం వెళ్లిన పాపపై కర్కశ దాడి

పరిగి (మనం న్యూస్) నవంబర్ 10: శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం ఊటుకూరు గ్రామంలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. ఆడుకుంటూ జామపండు కోసేందుకు వెళ్లిన ఆరేళ్ల చిన్నారిపై ఓ వృద్ధురాలు విచక్షణారహితంగా దాడి చేసిన హృదయవిదారక ఘటన పరిగి మండలం ఊటుకూరు గ్రామంలో చోటుచేసుకుంది. లక్ష్మమ్మ అనే వృద్ధురాలు చిన్నారి అల్బియాపై పెద్ద రాయితో పలుమార్లు దాడి చేయడంతో తలకు తీవ్ర గాయాలై, అధిక రక్తస్రావంతో చిన్నారి ప్రాణాపాయ స్థితికి చేరుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇద్దరు చిన్నారులు గ్రామంలోని జామచెట్టు వద్ద ఆడుకుంటూ పండ్లు కోసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో లక్ష్మమ్మ గట్టిగా అరవడంతో ఒక చిన్నారి అక్కడి నుంచి పారిపోగా, అల్బియా ఆమెకు చిక్కింది. దీంతో చిన్నారిని పట్టుకున్న వృద్ధురాలు పెద్ద రాయితో తలపై మూడు, నాలుగు సార్లు బలంగా కొట్టినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన చిన్నారి రక్తమోడుతూ కేకలు వేయడంతో వృద్ధురాలు తన ఇంట్లోకి తీసుకెళ్లి రక్తస్రావాన్ని ఆపేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. రక్తస్రావం ఆగకపోవడంతో చిన్నారిని తన ఇంటి పక్కన మంచం వెనుక దాచిపెట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. మరోవైపు చిన్నారి తండ్రి పనుల నిమిత్తం బెంగళూరుకు వెళ్లగా, తల్లి సమీప బంధువుతో కలిసి హిందూపురం ఆస్పత్రికి వెళ్లింది. ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. చిన్నారి కనిపించకపోవడంతో తల్లి బంధువులు గ్రామమంతా గాలించారు.



చివరకు అనుమానంతో లక్ష్మమ్మ ఇంటి వద్దకు వెళ్లి చూడగా, పక్కనే మంచం వెనుక రక్తపు గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న అల్బియా కనిపించింది. వెంటనే హిందూపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం చిన్నారికి ఆక్సిజన్ సహాయంతో చికిత్స అందిస్తున్నట్లు బంధువులు తెలిపారు. వృద్ధురాలి ఇంటి పరిసరాల్లో, గోడలపై రక్తపు మరకలు కనిపించడంతో బంధువులకు అనుమానం కలిగి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి లక్ష్మమ్మను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వృద్ధురాలికి ఏదైనా మానసిక సమస్య ఉందా? లేక ఉద్దేశపూర్వకంగానే దాడికి పాల్పడిందా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. కళ్లముందు ఆడుకుంటూ కనిపించాల్సిన చిన్నారి రక్తపు మడుగులో కనిపించడంతో తల్లి భాను, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. చిన్నారిని ఆ పరిస్థితిలో చూసి తల్లి ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. జామపండు కోసం వెళ్లిన పసిపాప ప్రాణాలతో పోరాడుతున్న తీరు గ్రామస్తులను కలచివేసింది.

పంచాయతీ ఎన్నికలకు రిజర్వేషన్ల ఖరారు.. గోరంట్లలో ఏ గ్రామానికి ఏ కేటగిరీ

- 20 గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాల కేటాయింపు వెల్లడి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ వర్గాలకు రిజర్వేషన్లు.. వార్డుల వారీగానూ వివరాలు విడుదల

గోరంట్ల, నవంబర్ 10, మనం న్యూస్: గ్రామ పంచాయతీ ఎన్నికల సమరానికి మరో కీలక అడుగు పడింది. పల్లె పీఠాలపై పోటీ చేయాలనుకుంటున్న ఆశావహుల ఎదురుచూపులకు తెరదించుతూ గోరంట్ల మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాల రిజర్వేషన్ల వివరాలు వెల్లడయ్యాయి. ఏ గ్రామ పంచాయతీ ఏ సామాజిక వర్గానికి కేటాయించబడింది? మహిళలకు ఎన్ని స్థానాలు దక్కాయి? ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఏయే పంచాయతీలు కేటాయించారు? అన్న అంశాలపై స్పష్టత వచ్చింది. దీంతో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి, రాజకీయ సమీకరణాలు మొదలయ్యే పరిస్థితి కనిపిస్తోంది. గోరంట్ల మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచ్ రిజర్వేషన్ల వివరాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ), జిల్లా స్థాయి అభివృద్ధి అధికారి (డీఎల్‌డీఓ), పెనుకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) అధికారికంగా ఒక ప్రకటనలో వెల్లడించారు. అధికారుల వివరాల ప్రకారం గోరంట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానం ఎస్సీ జనరల్‌కు కేటాయించగా,





వానవోలు యూఆర్ మహిళ, బూదిలి ఎస్సీ మహిళ,పాలసముద్రం బీసీ మహిళకు కేటాయించారు. మల్లాపల్లి గంగంపల్లి గౌనువారిపల్లి గ్రామ పంచాయతీలు యూఆర్ జనరల్‌కు, వడిగేపల్లి యూఆర్ మహిళకు కేటాయించబడ్డాయి. అలాగే కొండాపురం యూఆర్ జనరల్, మలసముద్రం బి సి జనరల్, కమ్మవారిపల్లి యూఆర్ జనరల్, మందలపల్లి బిసి జనరల్, నార్సింపల్లి యూఆర్ జనరల్, పుట్టగుండ్లపల్లి యూఆర్ మహిళకు కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు. వెంకటరమణపల్లి, రెడ్డి చెరువుపల్లి గ్రామ పంచాయతీలు బీసీ మహిళకు, పులేరు యూఆర్ మహిళకు రిజర్వు చేసినట్లు పేర్కొన్నారు.

కరావులపల్లి తాండ ఎస్టీ మహిళ,గడ్డం తాండ ఎస్టి మహిళ, వానవోలు తండా ఎస్టీ జనరల్‌కు కేటాయించినట్లు తెలిపారు. మొత్తం 20 గ్రామ పంచాయతీల్లో 19 స్థానాలకు సంబంధించిన వివరాలు గ్రామ పంచాయతీల వారీగా వార్డుల సంఖ్యను కూడా ప్రకటించారు. ఈ వివరాలు వెలువడటంతో ఆయా గ్రామాల్లో సర్పంచ్ పదవులపై ఆసక్తి చూపుతున్న నాయకులు, ఆశావహులు తమ సామాజిక వర్గానికి అనుగుణంగా రాజకీయ ప్రణాళికలు సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమవుతున్నారు. రిజర్వేషన్ల ప్రకటనతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది.

ఎంపీపీ, జడ్పీ పీఠాలకు ముహూర్తం ఖరారు..

- 19న మండల పరిషత్‌ల్లో సందడి.. 20న జిల్లా పరిషత్‌ల్లో కీలక ఎన్నికలు
- ముందుగా కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక.. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు ఓటు హక్కు లేదన్న ఎస్ఈసీ

గోరంట్ల నవంబర్ 10 మనం న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. మండల, జిల్లా పరిషత్‌లకు నాయకత్వం వహించనున్న అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో ఎంపీపీ, జడ్పీ పీఠాలను దక్కించుకునేందుకు రాజకీయ వర్గాల్లో కదలికలు ఊపందుకోనున్నాయి. ఈ నెల 19, 20 తేదీల్లో వరుసగా మండల, జిల్లా పరిషత్‌లలో పరోక్ష ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎస్ఈసీ ప్రకటించింది. ఎస్ఈసీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 19న రాష్ట్రవ్యాప్తంగా 659 మండల పరిషత్‌లలో ఎంపీపీ, ఉపాధ్యక్ష పదవులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే విధంగా ఈ నెల 20న 28 జిల్లా పరిషత్‌లలో జడ్పీ ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్‌పర్సన్ పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల ప్రక్రియలో భాగంగా తొలుత ప్రతి మండల పరిషత్‌లో ఒక్కొక్క కో-ఆప్షన్ సభ్యుడిని, జిల్లా పరిషత్‌లో ఇద్దరు చొప్పున కో-ఆప్షన్ సభ్యులను ఎన్నుకోనున్నట్లు ఎస్ఈసీ వెల్లడించింది. మరోవైపు ఈ పరోక్ష ఎన్నికల్లో ఓటు హక్కు ఎవరికి ఉంటుందనే అంశంపైనా ఎస్ఈసీ స్పష్టత ఇచ్చింది. ఎంపీపీ, జడ్పీ అధ్యక్షుల ఎన్నికల్లో శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులకు ఓటు హక్కు ఉండదని స్పష్టం చేసింది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో స్థానిక సంస్థల్లో కీలక పదవుల భర్తీకి అధికారికంగా ముహూర్తం ఖరారైనట్లయింది.

ముస్లిం కౌన్సిలర్లకు టిప్పు సుల్తాన్ స్మారక పురస్కారాలు

హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 10. టిప్పు సుల్తాన్ జయంతిని పురస్కరించుకుని హిందూపురం పట్టణంలో వివిధ పార్టీల తరపున గెలుపొందిన 18 మంది ముస్లిం సామాజిక వర్గ కౌన్సిలర్లకు షహీద్ టిప్పు సుల్తాన్ స్మారక పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించారు. హిందూపురం పట్టణంలోని జామియా ఈద్గా మైదానంలో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కల్లూరు ఉమర్ ఫరూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు ముతవల్లి జానీ, కలీముల్లా, తలహా ఖాన్, మైనార్టీ నాయకులు డైమండ్ బాబా, షఫీ, ముఫ్తీ ఇబ్రహీం, మౌలానా రిజా ఉర్ రెహ్మాన్, మౌలానా ఫయాజ్, మౌలానా తన్వీర్, మౌలానా వసిఉల్లా తదితరులు పాల్గొని కౌన్సిలర్లను అభినందించారు. మహిళా కౌన్సిలర్లకు గైనకాలజిస్ట్ డాక్టర్ శర్మిల, ముస్తఫా స్కూల్ ప్రిన్సిపాల్ బీబీ హజీరా ఖాన్ ప్రత్యేకంగా పురస్కారాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఉమర్ ఫరూఖ్ ఖాన్ మాట్లాడుతూ.. ముస్లిం సమాజ అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం పార్టీలకు అతీతంగా ముస్లిం కౌన్సిలర్లు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కౌన్సిల్‌లో ప్రజా సమస్యలపై తమ గళాన్ని వినిపిస్తూ హిందూపురం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందిస్తూ వసుధైక కుటుంబ భావనతో ముందుకు సాగాలని సూచించారు. షహీద్ టిప్పు సుల్తాన్ ఆశయాలైన దేశభక్తి, మతసామరస్యం, పరమత సహనం, సోదరభావాన్ని ఆచరణలో పెట్టి భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.



